

జిల్లా స్థాయి చెస్ పోటీలకు మహాలక్ష్మి ఎంపిక

ప్రజాశక్తి - గండేపల్లి


క్రీడాకారిణి మహాలక్ష్మి

జిల్లా స్థాయి చెస్ పోటీలకు మండలంలోని మల్లేపల్లి జడ్‌పి ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి అనుకుల సింగారమహాలక్ష్మి ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం సుధామాధురి తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్-14 చెస్ విభాగంలో మండల స్థాయిలో మురారిలోనూ, నియోజకవర్గ స్థాయిలో జగ్గంపేటలోనూ నిర్వహించిన పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయిందన్నారు. ఈ సందర్భంగా పీడీ నవీన్‌కుమార్, విద్యార్థిని మహాలక్ష్మిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

సమస్యలు పట్టని కేంద్ర సర్కారు

- అరకొర వేతనాలతోనే విధులు
- కష్టాల్లో రైల్వే కాంట్రాక్టు కార్మికులు
- పని భారంతో సతమతం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

రైల్వే శాఖలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్న తరుణంలో కనీస వేతనాలను అమలు చేయాల్సిన కేంద్రంలోని బిజెపి సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. కుటుంబ పోషణ కష్టంగా మారిన పరిస్థితుల్లో కార్మికులు అప్పులపై ఆధారపడి జీవించాల్సిన దుస్థితి నెలకుంది. మరోవైపు రోజులు గడిచే కొద్దీ కార్మికుల సంఖ్యను కుదిస్తుండడంతో వారిపై పనిభారం పెరిగి సతమతమౌతున్నారు.

పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా పని

కాకినాడ పోర్ట్ రైల్వే స్టేషన్ పరిధిలో రైలు పెట్టెలు శుభ్రం చేసే వాళ్ళు, అప్పర్ గేర్ కార్మికులు, ట్రైన్ లైటింగ్ రిపేర్ చేసే కార్మికులు, ఎసి రైలు పెట్టెలో బెడ్స్ మార్పు చేసేవాళ్లు, రన్నింగ్ రూమ్స్‌లో వంట పని చేసేవాళ్లు, రైల్వే బెడ్స్‌పై క్లాత్‌లు ఉతికేవాళ్లు, బయో టాయిలెట్స్ శుభ్రం చేసే వాళ్ల ఇలా వివిధ విభాగాల్లో కాంట్రాక్ట్ కార్మికులుగా సుమారు 300 మంది, రాష్ట్ర వ్యాప్తంగా 28 వేల మంది పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్నారు. రెగ్యులర్ మాదిరిగా 8 నుంచి 10 గంటలు నిరంతరాయంగా విధుల్లో ఉంటున్నారు. కనీస వేతనాలు కూడా అందుకోలేక పెరుగుతున్న ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అప్పులు చేద్దామన్నా పుట్టని పరిస్థితుల నడుమ ధీన స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం తీరుతో పర్మినెంట్ ఉద్యోగుల మాదిరిగానే కాంట్రాక్టు కార్మికుల సంఖ్యను కుదిస్తూ ఉపాధిని దూరం చేస్తుంది. దీంతో ఉన్నవారిపైనే తీవ్ర పని భారం పెరుగుతోంది.


రైల్వే కాంట్రాక్టు కార్మికులతో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు(ఫైల్ ఫొటో)

శ్రమ దోపిడీ..

సంవత్సరాల తరబడి పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను కేంద్ర ప్రభుత్వం పర్మనెంట్ చేయడం లేదు. ఏటా కొన్ని కోట్ల రూపాయలు రైల్వే సంస్థకు ఆదాయాన్ని తెచ్చిపెట్టటంలో వీరి పాత్ర కూడా అధికం. అయినా సౌకర్యాలు, వేతనాలు ఎక్కువగా ఇవ్వాలనే కారణంగా వీరి శ్రమను దోచుకుంటున్నారు. కనీసం సాధారణ సెలవులు కూడా అమలు కావడం లేదు. నిరంతరం పని చేయాల్సిందే. ఒకవేళ ఏదైనా అనారోగ్యంతో బాధ పడుతున్నా, తప్పనిసరి పరిస్థితుల్లో పనికి రాకపోయినా కాంట్రాక్టర్ల వేధింపులకు గురి అవుతున్నారు. పబ్లిక్ హాలిడే రోజున డ్యూటీ చేస్తే కనీసం డబల్ జీతం ఇవ్వాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు. రెండేళ్లకు ఒకసారి కాంట్రాక్టర్ మారుతున్నప్పుడల్లా కొత్త కాంట్రాక్టర్ కార్మికుల్లో కొందరిని తగ్గించి కొంతమందినే పనిలోకి పెట్టుకుంటున్నారు. దీంతో ఉన్న వారిపైనే పని భారం ఎక్కువవుతుండగా అనేకమంది ఉపాధిని కోల్పోతున్నారు. గతంలో ట్రైన్ పెట్టెలు శుభ్రం చేసే పనిలో 150 నుంచి 180 మంది ఉండేవారు. ప్రస్తుతం 100 లోపు మాత్రమే పని చేస్తున్నారు. రెగ్యులర్ చేసి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, అంత వరకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కార్మికుల కోరుతున్నారు.

ధరలు పెరుగుతున్నా..

కేంద్రంలోని బిజెపి సర్కార్ అనుసరిస్తున్న విధానాలు కారణంగా రోజురోజుకీ నిత్యవసరాలు వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో రవాణా రంగం మీద ఆధారపడిన అన్ని రంగాల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. బియ్యం, పప్పులు, నూనెలు, గ్యాస్, ఇతర నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలకు హద్దే లేకుండా పోయింది. ఇంకా పెరుగుతూనే ఉన్నాయి. కానీ కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు మాత్రం ఎదుగుబొదుగు లేకుండా ఉంటున్నాయి. కాంట్రాక్టర్స్ ఎవరూ కార్మిక చట్టాలను అమలు పరుచుతున్న పరిస్థితి కన్పించడం లేదు. పైగా సకాలంలో వేతన జీవులకు జీతాలు చెల్లించడం లేదు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనంగా రూ.26 వేలు ఇవ్వాలనే డిమాండ్ అనాధిగా వస్తూనే ఉంది. అయినా అటు పాలకుల్లోనూ, ఇటు కాంట్రాక్టర్లలోనూ ఏమాత్రం మార్పు కన్పించడం లేదు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు ప్రతీనెలా పే సిప్పులు ఇవ్వాలని చట్టంలో ఉన్నా ఎవరికి ఇవ్వడం లేదు. పే సిప్పులు ఇవ్వకపోవడంతో సెలవులు ఎన్ని, బేసిక్, డిఎ ఎంత అనే వివరాలు తెలియడం లేదు. పిఎఫ్ సొమ్ము ఎంత కటింగ్ అవుతున్నదనే సమాచారం తెలియకుండా కాంట్రాక్టర్లు గోప్యంగా ఉంచుతున్నారు. చట్టం ప్రకారం పిఎఫ్ సొమ్ము ఎప్పటికప్పుడు ఖాతాలలో జమ చేయాల్సివున్నా కార్మికులకు తెలియనివ్వడం లేదు.

కనీస వేతనాలు అమలు చేయాల్సిందే

కాంట్రాక్టు కార్మికులపై పెరుగుతున్న పనిభారం తగ్గించి, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనంగా రూ.26 వేలు ఇవ్వాలి. కాంట్రాక్టర్ మారిన తర్వాత కూడా పాత కార్మికులనే పనిలో కొనసాగించాలి. పిఎఫ్ కటింగ్ వివరాలు తెలియపరిచేలా కాంట్రాక్టర్ చర్యలు తీసుకోవాలి. కార్మిక సంఘాలు పెట్టుకున్నా, సంఘాల్లో తిరిగినా కాంట్రాక్టు సంస్థల నుంచి బెదిరింపు ధోరణిలు నిరోధించాలి.

-మలక వెంకటరమణ, సిఐటియు జిల్లా కోశాధికారి.

సరిహద్దులను గుర్తించేందుకు ఉమ్మడి తనిఖీలు

ప్రజాశక్తి - కాకినాడ


జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

జిల్లాలో అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉన్న గ్రామాల సరిహద్దులను గుర్తించేందుకు రెవెన్యూ, అటవీ, సర్వే అధికారులు ఉమ్మడి తనిఖీ చేయాలనికలెక్టర్ షాన్ మోహన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారిని ఎస్.భరణి, అడిషనల్ ఎస్‌పి శ్రీలక్ష్మి, రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లాలోని అటవీ సరిహద్దులు గుర్తించేందుకు సర్వే నిర్వహించడం, చెక్ పోస్ట్ లు వద్ద తనిఖీలు, అక్రమ అటవీ జంతువుల రవాణా అరికట్టడం, మడ అడవుల్లో నాటు సారా తయారీ, అక్రమ మద్యం రవాణా నివారణ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ ప్రాంతాన్ని సంరక్షించుకు నేందుకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా అడవిని అనుకుని ఉన్న గ్రామాల సరిహద్దులను గుర్తించేందుకు రెవెన్యూ, అటవీ, సర్వే అధికారులు ఉమ్మడి తనిఖీ నిర్వహించి, నివేదిక సమర్పించాలన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు. అటవీ జంతువులు అక్రమ రవాణా జరగకుండా పటిష్టంగా చర్యలు చేపట్టాలన్నారు. మడ అడవులు కేంద్రంగా నాటు సారా తయారీ జరగకుండా నిరంతర ముమ్మర తనిఖీలు చేపట్టాలన్నారు. మడ అడవుల గుండా అక్రమ మద్యం రవాణా చేసే వ్యక్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కాకినాడ, పెద్దాపురం ఆర్‌డిఒలు ఇట్ల కిషోర్, జె.సీతారామరావు, సబ్ డివిజనల్ ఫారెస్ట్ అధికారి అనూష, ఫారెస్ట్ సెటిల్‌మెంట్ అధికారి ఎ.చంద్రమౌళేశ్వరి, సర్వే, ల్యాండ్ రికార్డ్స్ ఎడి బి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

భవన నిర్మాణంలో అవకతవకలు

ప్రజాశక్తి - కరప


సొసైటీ సెక్రటరీతో మాట్లాడుతున్న సొసైటీ సభ్యులు

కరప ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సొసైటీ) భవన నిర్మాణంలో భారీ అవకతవకలు జరిగాయని సొసైటీ రైతులు ఆరోపించారు. శుక్రవారం రైతులు బేరి సుబ్బరాజు, బేరి కిట్టయ్య, గొర్రెల కామేష్, గొర్రెల వెంకన్న, గోన శ్రీనివాసు, ఎ.భద్రం సొసైటీ భవన నిర్మాణాన్ని పరిశీలించారు. సొసైటీ పై అంతస్తు నిర్మాణానికి రూ.13.50 లక్షల సొమ్ములు ఖర్చు చేసినట్లు బిల్లులు చూపటం లేదని, కేవలం నోటి మాటగా మాత్రమే అధికారులు చెబుతున్నారని ఆరోపించారు. భవన నిర్మాణం పూర్తి కాకుండానే బిల్లులు ఏవిధంగా చేస్తారని వారు ప్రశ్నించారు. నిబంధన ప్రకారం చేసిన పనులకు సంబంధించి బిల్లులను భద్రపర్చాల్సివుందని, అయితే ఇక్కడ ఆ నిబంధన పాటించడం లేదన్నారు. సొసైటీ ఆర్థిక లావాదేవీలపై ఎటువంటి లెక్కలు లేవని, లెక్కలు చూపమంటే సెక్రటరీ నీళ్లు నలుముతున్నారని అన్నారు. సొసైటీ నిర్మాణానికి తెచ్చిన సిమ్మెంట్, ఇటుక, ఇసుకను బయటకు తరలించుకుపోయారని వారు ఆరోపించారు. తక్షణమే సొసైటీలో జరుగుతున్న అవినీతిపై జిల్లా అధికారులు దృష్టి సారించి, సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రైతుల కోరారు.

చెత్త సేకరణ వాహనాలను వినియోగించాలి

ప్రజాశక్తి - కాకినాడ


ఎంహెచ్‌ఒకు వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు

కాకినాడ నగర పాలక సంస్థ పరిధిలో క్లాప్ వాహనాలను నడిపించాలని, డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎంహెచ్ఒ డాక్టర్ పృథ్వీచరణ్‌కు క్లాప్ డ్రైవర్లు వినతి పత్రం సమర్పించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు, క్లాప్ వాహన డ్రైవర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు పలివెల వీరబాబు మాట్లాడుతూ క్లాప్ వాహనాలు నిలిచిపోవడం పట్ల ఉద్యోగ భద్రత ఏమవుతుందోనని డ్రైవర్స్ ఆందోళనగా ఉన్నారని తెలిపారు. దీనిపై ఎంహెచ్ఒ మాట్లాడుతూ డ్రైవర్స్ ఆందోళన చెందనవసరం లేదని, 4 రోజుల్లో చెత్త సేకరణ వాహనాలన్నీ వినియోగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ, క్లాప్ వాహన డ్రైవర్స్ యూనియన్ నాయకులు సంతోష్, విక్టర్, ఇస్మాయిల్, భద్ర, కొండబాబు, గంగాధర్, శ్రీనివాస్, పూర్ణ, దుర్గా ప్రసాద్, కొండబాబు, సూరిబాబు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ చర్యలపై ఎస్ఎఫ్ఐ నిరసన

ప్రజాశక్తి - రౌతులపూడి, పిఠాపురం


ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

ఉచిత మెడికల్ కాలేజి సీట్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలను నిరసిస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిరసన వ్యక్తం చేసింది. శుక్రవారం పిఠాపురం, రౌతులపూడి కేంద్రాల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన తెలిపారు. రౌతులపూడి తహశీల్దార్ కార్యాలయం వద్ద విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. తహశీల్దార్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి.వరహాలు మాట్లాడుతూ విద్యను హక్కుగా అందించవలసిన బాధ్యతను మరిచి ప్రయివేటుకు వైద్యాన్ని కట్టబెట్టడం దుర్మార్గమన్నారు కేంద్రంతో సంప్రదించి ఐదు కళాశాలను అనుమతులు తీసుకురావాల్సిన ప్రభుత్వం పులివెందులకు వచ్చిన 50 సీట్లు కూడా వసతులు కల్పించలేమని ఎంఎంసి కి లేఖ రాయడం దారుణమన్నారు. నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాల భవనాలను వెంటనే పూర్తి చేసి అందుబాటు లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన బాట పడతామని హెచ్చరించారు. పిఠాపురంలోని ఆర్ఆర్‌బిహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద విద్యార్థులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కె.సిద్దు మాట్లాడుతూ విద్యను హక్కుగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదన్నారు. ప్రభుత్వం బాధ్యతని మరిచి వైద్య విద్యను ప్రయివేటుపరం చేయడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జి.చిన్ని, బాబీ, వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

వర్గీకరణకు వ్యతిరేకంగా రాజకీయ పార్టీ

ప్రజాశక్తి - అన్నవరం

ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా మనమే రాజకీయ పార్టీ స్థాపించి దానిద్వారా మాలలకు అన్యాయం జరగకుండా సుప్రీంకోర్టు తీర్పు సవరణ చేసేదాకా పోరాటం చేయాలని మాజీ ఎంపీ జివి.హర్షకుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం తొండంగి మండలం కోదాడ గ్రామంలో వర్గీకరణకు వ్యతిరేకంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ రాజకీయ పార్టీ అయినా అధిక జనాభా గలిగిన మనతో ఓట్లు వేయించుకుని, అధికారంలోకి రాగానే వర్గీకరణకు మద్దతు ఇస్తున్నాయని అన్నారు. ఇది మనందరం గమనించాలని కోరారు. రాష్ట్రంలో కూటమి పార్టీలతోపాటు వైసిపి కూడా వర్గీకరణకు అనుకూలంగా ఉందని స్పష్టమైందన్నారు. అందుకనే మనం ఏ పార్టీకి ఓటు వేయకుండా మనమే రాజకీయ పార్టీ ఏర్పాటు చేసుకునే ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని జార్జిపేట పంచాయితీలో రూ.2 కోట్ల నిధులతో చేపట్టే అభివృద్ధి పనులకు ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు శుక్రవారం శంకుస్థాపన చేశారు. జార్జిపేటలో రూ.కోటి 62 లక్షలతో జల జీవన్ మిషన్ ద్వారా ఒహెచ్‌ఆర్. ట్యాంకు, 8 కిలోమీటర్ల పైపులైను, ఇంటింటికీ తాగునీటి కుళాయిలను వేయనున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ మారుతీరావు తెలిపారు. అనంతరం రూ.30 లక్షల పంచాయతీ నిధులతో చేపట్టే సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుత్తుల సత్యవేణి, ఎంపిపి రాయుడు సునీత, మాజీ సర్పంచ్ కడలి శ్రీనివాస్, కూనపురెడ్డి బుజ్జి, కట్ట త్రిమూర్తులు పాల్గొన్నారు.

'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం ప్రారంభం

ప్రజాశక్తి - యంత్రాంగం

కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తియిన సందర్భంగా చేపట్టిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం శుక్రవారం జిల్లాలో ప్రారంభం అయింది.

తాళ్లరేవు మండలంలోని జార్జిపేట గ్రామంలో ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుత్తుల సత్యవేణి, ఎంపిపి రాయుడు సునీత, ప్రత్యేక అధికారులు ఎం.శ్రీనివాసరావు, విజయశాంతి, ఎంపిడిఒ ఎం.అనుపమ. సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు టిల్లపూడి నాగేశ్వరరావు పాల్గొన్నారు. **యు.కొత్తపల్లి** మండలం ఉప్పాడలో కూటమి ప్రభుత్వ 100 రోజుల పాలనలో చేపట్టిన ప్రగతిని వివరిస్తూ టిడిపి కార్యకర్తలు ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఉప్పాడ టిడిపి ప్రెసిడెంట్ చోడిపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. **పెద్దాపురం** మండలంలోని వడ్లమూరులో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తుమ్మల బాబు, విత్తనాల వెంకటరమణ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. **కోటనందూరు** మండలంలోని కెవి.మల్లవరం, కోటనందూరు గ్రామాల్లో మండల టిడిపి అధ్యక్షులు గాడి రాజబాబు ఆధ్వర్యంలో ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎస్ఎస్.శర్మ, బోడపాటి సత్యనారాయణ, పళ్ళ రామకృష్ణ, వెలగా వెంకటకృష్ణారావు, లగుడు సత్యనారాయణమూర్తి గంట అమ్మాజీ పాల్గొన్నారు. **సామర్లకోట** పట్టణ, మండల పరిధిలోని పలు గ్రామాలు, ప్రాంతాల్లో కూటమి నాయకులు, అధికారులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రాధాకృష్ణ ఎంపిడిఒ డి.శ్రీలలిత, ఇఒపిఆర్‌డి కర్రి హరికృష్ణసత్యరెడ్డి, సర్పంచ్ సత్యాది ధనలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు ముసలి బుజ్జమ్మ, కూటమి నాయకులు పాల్గొన్నారు. **గండేపల్లి** మండలంలోని ఎన్‌టి.రాజాపురం, మురారి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు పోతుల మోహనరావు, జడ్‌పిటిసి పరిమి వెంకటలక్ష్మి, కందుల చిట్టిబాబు, జాస్తి వసంత్, అధికారులు పాల్గొన్నారు. **కరప** మండలంలోని కరప, కొరిపల్లె, జెడ్ భావారం, గొడ్డటిపాలెం, యండమూరు, వలస పాకల, పెద్ద కొత్తూరు, గ్రామాల్లో ఇంటింటిని కూటమి నాయకులు సందర్శించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె.అప్పారావు, సర్పంచి సాదే ఆశాజ్యోతి పాల్గొన్నారు.


తాళ్లరేవు సభలో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు

ప్రభుత్వ ఆసుపత్రిలో దంత శస్త్ర చికిత్సలు

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక సిహెచ్‌సిలో డెంటల్ శస్త్ర చికిత్స సేవలను అందిస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి.ప్రణీత్ తెలిపారు. శుక్రవారం ఆసుపత్రి వద్ద విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని కాకినాడ జిజిహెచ్‌లో తప్ప ఎక్కడ జరగని డెంటల్ శస్త్ర చికిత్సలు కేవలం స్థానిక సిహెచ్‌సిలో మాత్రమే జరుగుతున్నాయన్నారు. తుని గ్రామానికి చెందిన ఎన్.నూకరాజు రోడ్ ప్రమాదంలో దవడ ఎముక విరగడంతో ఆ ఎముక అతుక్కోవడానికి ప్లేట్ వేసి చికిత్స చేయడం జరిగిందన్నారు. కత్తిపూడి గ్రామానికి పి.ఎర్రయ్యకి రోడ్ ప్రమాదంలో గెడ్డం ఎముక విరగడంతో ఆ ఎముక అతుక్కోవడానికీ ప్లేట్ వేసి చికిత్స చేయడం జరిగిందన్నారు. ఈ రెండు శస్త్ర చికిత్సలు కూడా విజయవంతంగా పూర్తి చేసినట్లు చెప్పారు. ప్రయివేటు ఆసుపత్రుల్లో ఎక్కువ ఖర్చుతో కూడుకున్న చికిత్సలు ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు.

ఆదిత్యలో లయన్స్ క్లబ్ సంస్థాపన కార్యక్రమం

ప్రజాశక్తి - గండేపల్లి

2024-25 విద్యా సంవత్సరానికి ఆదిత్యలో నూతన లయన్స్ క్లబ్ సంస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మోహన్, సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్త లియో సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఆదిత్య విశ్వవిద్యాలయం లయన్స్ క్లబ్ ద్వారా సేవలను విస్తృతం చేసేందుకు కృషి చేయాలని డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ లైఫ్ మేనేజ్‌మెంట్ డీన్ వి.సత్యనారాయణ, ప్రో ఎన్.నరేష్, లియో. క్లబ్ కో.ఆర్డినేటర్ ప్రో. అన్నపూర్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలోని పలు మండలాల్లో మండల, నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు జరిగాయి. మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభను కనబర్చిన వారిని నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు.

కాజులూరు మండలంలోని గొల్లపాలెం జడ్‌పి పాఠశాలలో మండలంలోని 10 జడ్‌పి పాఠశాలల నుంచి పాల్గొన్న విద్యార్థులతో క్రీడా పోటీలను నిర్వహించారు. బాలుర విభాగంలో 162 మందిని ఎంపిక చేసినట్లు ఎంఇఒ డేవిడ్ తెలిపారు. రామచంద్రపురం కృత్తివంటి వీర్రాజు పంతులు క్రీడ మైదానంలో నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సుశీలామణి, ఎస్ఎంసి ఛైర్మన్ కొలిశెట్టి సత్యం పాల్గొన్నారు. **సామర్లకోట** ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మండల స్థాయి, నియోజకవర్గ క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం ప్రారంభం అయ్యాయి. ఈ పోటీలను జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు విత్తనాల వెంకటరమణ, అడబాల కుమారస్వామి, ఎంఇఒలు వై.శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య పాల్గొన్నారు. **రౌతులపూడి** మండలంలోని ఎ.మల్లవరం గురుకుల పాఠశాలలో అండర్-14, అండర్-17 క్రీడా పోటీలను ఎంపిపి గంటిమల్లా రాజ్యలక్ష్మి, టిడిపి బిసి సెల్ జిల్లా అధ్యక్షులు పైల సాంబశివరావు ప్రారంభించారు. మండలంలోని పలు పాఠశాలకు చెందిన విద్యార్థులు ఈ క్రీడా పోటీలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పైల రామకృష్ణ, లెక్కల రాము, స్రోమరౌతు చంద్రమౌళి. ప్రిన్సిపల్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు. **పెద్దాపురం** మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో భాగంగా రెండవ రోజు బాలికలకు వివిధ పోటీలు నిర్వహించారు. అండర్ -14, అండర్ -17 విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో 130 మంది బాలికలు పాల్గొన్నారు. ఈ పోటీలను పిఇటిలు పర్యవేక్షించారు. **తాళ్లరేవు** మండలంలోని చొల్లంగి హైస్కూల్లో జరిగిన పోటీలను ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు ప్రారంభించారు. విద్యతోపాటు, క్రీడల్లోనూ రాణించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాయుడు సునీత, జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్‌సాగర్, ఎంఇఒలు మంగాయమ్మ, ఉమ, హైస్కూల్ హెచ్‌ఎం రాజేశ్వరి, పీడీ నీలిమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **గండేపల్లి** మండలంలోని మురారి హైస్కూల్లో మండల స్థాయి బాలికలకు పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను మురారి ఉపసర్పంచ్ జాస్తి వసంత్ ప్రారంభించారు. మండలంలోని గండేపల్లి, మల్లేపల్లి, మురారి, తాళ్లూరు, నాయకంపల్లి, సూరంపాలెం హైస్కూల్స్‌కు చెందిన విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి మెంబర్ ఎస్.శ్రీనివాసు, హెచ్‌ఎం ఎన్.అమ్మాజీ, సర్పంచ్ కుక్కల ఆనంద్ బాబు, పీడీలు పాల్గొన్నారు.


రౌతులపూడిలో క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపిపి


సామర్లకోటలో క్రీడలను ప్రారంభిస్తున్న తుమ్మల రామస్వామి

ఏలేశ్వరంలో అన్న క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

స్థానిక మార్కెట్ ఏరియాలో అన్న క్యాంటీన్‌ను ఎంఎల్‌ఎ వరుపుల సత్యప్రభ ప్రారంభించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతి పేదవాడి కడుపు నింపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అన్న క్యాంటీన్లో వడ్డించే భోజనాల్లో నాణ్యత లోపం లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వరుపుల తమ్మయ్యబాబు, ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, ఛైర్‌పర్సన్ అలమండ సత్యవతి, కౌన్సిలర్లు అలమండ చలమయ్య, పాల్గొన్నారు.

విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రతి విద్యార్థి విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంఎల్‌ఎ నిమ్మకాయల చిన్నరాజప్ప అన్నారు. శుక్రవారం శ్రీ ప్రకాష్ టేబుల్ టెన్నిస్ అకాడమీలో సిబిఎస్ఇ క్లస్టర్ - 7 టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్ - 2024 పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి ఏదో ఒక క్రీడలోనైనా ప్రావీణ్యత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో టెన్నిస్ క్రీడాకారుడు రాజా సూరిబాబు రాజు, ఎపి టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సెక్రటరీ పి.విశ్వనాథ్, ఆర్గనైజింగ్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్.విజయ్ ప్రకాష్ మాట్లాడారు.

నేరాలు ఘోరాలు

బలవంతపు వసూళ్ల కేసులో నిందితునికి రెండేళ్ల జైలు శిక్ష

ప్రజాశక్తి - పెదపూడి

మండలంలో డ్వాక్రా గ్రూపు వద్ద నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేసిన కేసులో ముద్దాయి బొద్దాని రాధా అపర్ణకు న్యాయస్థానం రెండేళ్లజైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధించింది. 2015లో ఎపిఎం బొద్దాని రాధాఅపర్ణ పనిచేసేది. ఈ క్రమంలో యానిమేటర్లను వేధించి డ్వాక్రా గ్రూపుల నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేసి ఆ డబ్బును సొంత పనులకు వినియోగించుకునేది. డ్వాక్రా సంఘాల నుంచి వసూలు చేసిన రూ.12,74,500లను సొంతానికి వాడుకుని మోసం చేసినట్లు బుంగా మంగాలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై అప్పటి ఎస్ఐ ఎల్‌వికె.సుమంత్ దర్యాప్తు చేసి ముద్దాయిని అరెస్టు చేశారు. ఈ కేసును విచారించిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, జ్యుడీషియల్ డిస్ట్రిక్ట్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ లీలా శ్యామ్ సుందరి శుక్రవారం శిక్షను ఖరారు చేస్తూ తీర్పు ఇచ్చారని ఎస్ఐ కె.రామారావు తెలిపారు. ఫిర్యాదు తరుపున ఎపిపి కె.సుధారాణి వాదనలు విన్పించారు.

దాడి ఘటనలో కేసు నమోదు

ప్రజాశక్తి - అమలాపురం

అల్లవరం మండలం ఓడలరేవు సముద్ర రిసార్ట్స్‌లో వంట కుక్ మట్టా దుర్గాప్రసాద్‌పై మద్యం బాటిల్‌తో దాడి చేసిన కోమరిగిరిపట్నం గ్రామానికి చెందిన బన్నీ,రమేష్ సురేష్‌పై హత్యాయత్నం, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు అల్లవరం పోలీస్ స్టేషన్‌లో నమోదు చేశారు. శుక్రవారం అమలాపురం డిఎస్‌పి ప్రసాద్ అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మట్టా దుర్గాప్రసాద్ వద్దకు వెళ్లి కేసుపై విచారించారు.

నాలుగు బైకుల చోరీ

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు గ్రామంలో గురువారం రాత్రి ఒకేసారి నాలుగు బైకులు చోరీకి గురయ్యాయి. శివాలయం వీధిలో సెల్ మెకానిక్ శివకు చెందిన బైకు, అక్కడే మరో మోటార్ సైకిల్, ఆంధ్ర బ్యాంకు ప్రాంతంలోని చికెన్ సెంటర్ వద్ద రెండు బైకులు చోరీకి గురయ్యాయి. చోరులను గుర్తించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

గాయపడిన మహిళ మృతి

ప్రజాశక్తి - అమలాపురం

రావులచెరువు సోమవారం జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గోవ్వాల నాగలక్ష్మి (55) శుక్రవారం మృతి చెందినట్లు టౌన్ సిఐ వీరబాబు తెలిపారు. అమలాపురం పట్టణం రావుల చెరువు ప్రాంతంలో బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హాస్పటల్లో చికిత్స పొందుతున్న నాగలక్ష్మి పరిస్థితి విషమించడంతో మృతి చెందింది. మృతురాలు నాగలక్ష్మి భర్త నాగేశ్వరరావు, కుమారుడు రాజు, కుమార్తె కట్టా వేణు, మనువలు వెంకట్, మోహన ప్రియ ఇదే ఘటనలో గాయపడడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు..అయితే బాణాసంచా అనధికార తయారీ కేంద్ర నిర్వహణకై ఇప్పటివరకు ఎవరిపై కేసు నమోదు చేయలేనట్లు సమాచారం. స్థానికులు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడం విశేషం. వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీను మృతుని కుటుంబ సభ్యులను వైసిపి తరఫున ఆదుకుంటామన్నారు. బిఎస్‌పి నాయకులు పాలమూరు మోహన్‌బాబు మాట్లాడుతూ మృతురాలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రూ.20 లక్షలు ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

స్కానింగ్ సెంటర్లపై నిరంతర పర్యవేక్షణ



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షాన్ మోహన్

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలోని స్కానింగ్ సెంటర్లపై నిశితమైన నిఘా, పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ షాన్‌మోహన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ, వెల్లడి నిషేధ చట్టం, ఎఆర్‌టి అండ్ సరోగసీ యాక్ట్‌ల అమలుపై జిల్లా స్థాయి సలహా, సాధికార కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భస్థ పిండ ఆరోగ్య పరిశీలన, సంరక్షణ కోసం నిర్దేశించిన అల్ట్రా సౌండ్ స్కానింగ్ పరిక్షా విధానం పిండ లింగ నిర్ధా రణకు దుర్వినియోగం చేయడం చట్టప్రకారం శిక్షార్హమైన నేరమన్నారు. దీనిని నిషేధిస్తూ చేసిన చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. చట్టం అమలు ద్వారా సమాజంలో అవాంఛనీయమైన ఆడ బిడ్డల పట్ల వివక్ష, భ్రూణ హత్యలు గణనీయంగా తగ్గాయన్నారు. జిల్లాలో గడచిన ఏప్రియల్ నెల నుంచి సెప్టెంబర్ వరకూ అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లలో 192 తనిఖీలు, 16 రహస్య డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించారని, ఎక్కడా చట్ట ఉల్లంఘనలు నమోదు కాలేద న్నారు. ఇదే రీతిలో తనిఖీలను కొనసాగిస్తూ నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు. సమావేశంలో క్రొత్తగా 4 అల్ట్రాసౌండ్ సెంటర్ల రిజిస్ట్రేషన్, 3 సెంటర్లకు అనుమతుల రెన్యూవల్, 5 సెంటర్లలో యంత్రాలు, సిబ్బంది, అడ్రసు మార్పులు, ఒక సెంటర్ మూసివేత తదితర అనుమతులు కోరుతూ అందిన ధరఖాస్తులను కమిటీ ఆమోదించింది. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్‌పి కె.శ్రీలక్ష్మి, డిఎఫ్ఓ ఎస్.భరణి, డిఎంహెచ్‌ఓ జె.నరసింహనాయక్, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ కెపి.సరిత, డిఐఒ ఇన్‌ఛార్జ్ ఆర్.శ్రీనివాసనాయక్, డిమో రాజు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

వారం రోజులపాటు ప్రజల్లోనే ఉంటాం

ప్రజాశక్తి - జగ్గంపేట

కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులైనా సందర్భంగా వారం రోజులపాటు ప్రజల్లోనే ఉండి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటామని ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. శుక్రవారం ఇర్రిపాకలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి పాలనలో తిరులమ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని అపవిత్రం చేశారని దుయ్యబటారు. హిందువులు ఏ కార్యక్రమం చేసిన భార్యాభర్తలు కలిసి చేయడం జరుగుతుందని, కానీ తిరుమల బ్రహ్మోత్సవాల్లో సీఎంగా ఉన్న జగన్ ఒక్కరే పట్టుబట్టలు సమర్పించే వారిని అక్కడే సగం పవిత్రతను దెబ్బతీశాడన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ పదవిని నాస్తికులకు ఇచ్చి తిరుమల దేవస్థానం భక్తుల మనోభావాలను దెబ్బతీశారని విమర్శంచారు. లడ్డు ప్రసాదంలో కల్తీకి పాల్పడిన ఉదంతాన్ని రిపోర్టులతో బయటపెట్టినా వైసిపి కోర్టుకెళ్లడం సిగ్గుచేటన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఇద్దరు అధికారులకు మెమోలు

ప్రజాశక్తి - శంఖవరం

అన్నవరం వీర వెంకట సత్యనారాయణ దేవస్థానంలో పనిచేస్తున్న ఇద్దరు అధికారులకు దేవస్థానం అధికారులు శుక్రవారం మెమో జారీ చేశారు. 4 రోజులు కిందట తుని రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న పలువురుని అదుపులోకి తీసుకున్నారు. వారిలో అన్నవరం దేవస్థానంలో విధులు నిర్వర్తిస్తున్న ఎఇఒ కొండలరావు, పర్యవేక్షణ అధికారి ఐవి.రామారావులుగా పోలీసులు గుర్తించడంతో వారిద్ధరికీ నిబంధనల మేరకు మెమో జారీ చేసినట్లు దేవస్థానం అధికారులు వెల్లడించారు.

దస్తావేజు పోయినది

కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, రామకృష్ణారావుపేట, కిలిమ్‌వారి వీధి, గొంప కొండలరావు గారి అపార్ట్‌మెంటు కాపురస్తులు బద్ది (లేటు) సుబ్బారావు గారి కుమారుడు బద్ది నాగరాజు గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా యొక్క ఆస్తికి సంబంధించిన ది. 29-10-1957 సం॥ తేదీన బద్ది బుల్లియ్య అనే తాతయ్య (తాతగారు) నాకు వ్రాయించి ఇచ్చిన శెటిల్‌మెంటు దస్తావేజు నెం. 2333/1957 (SRO, ప్రత్తిపాడు)ను జిరాక్స్ నిమిత్తం ది. 15-9-2024వ తేదీన ప్రస్తుతం అద్దెకు ఉంటున్న మా ఇంటి నుండి కాకినాడ 2వ పట్టణ పోలీస్ స్టేషన్ దగ్గర గల జిరాక్స్ షాపునకు వెళ్ళుచుండగా ఒరిజినల్ శెటిల్‌మెంట్ దస్తావేజు పోయినది. కావున ఎవరికైన ఈ దస్తావేజు దొరికిన ఎడల పై అడ్రస్ నందు గాని, ఈక్రింది సెల్ నెంబరుకు గాని తెలియజేయగలరు.

బద్ది నాగరాజు, S/o. సుబ్బారావు
కాకినాడ, సెల్: 94914 69354

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

యర్రంశెట్టి సత్యనారాయణమూర్తి S/o. (లేటు) కలికిమూర్తి, డో.నెం. 104-6-51, బాలాజీపేట, రామకృష్ణ నగర్, రాజమండ్రి, తూ॥గో॥జిల్లాలో నివసిస్తున్న నా యొక్క **ఒరిజినల్ దస్తావేజులు నెం. 1) 4903/1967, 2) 2905/1977** నెంబర్లు గల ఒరిజినల్ దస్తావేజులు ది. 17-9-2024వ తేదీన నేను కవరులో పెట్టుకొని నా మోటార్ సైకిల్‌పై రాజమహేంద్రవరం హెడ్ పోస్టాఫీసు వద్ద జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా పడిపోయినవి. ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది ఫోన్ నెంబరుకు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను. తెలియపరచిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

యర్రంశెట్టి సత్యనారాయణమూర్తి
సెల్: 8008320235

పాస్‌పోర్టు పడిపోయినది

కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, వేట్లపాలెం గ్రామ వాసి అయిన లింగం రమాదేవి అను నేను సామర్లకోటలో ది. 10-09-2024వ తేదీన ఇంటి నుండి సామర్లకోట స్టేషన్ సెంటర్‌కు జిరాక్సు కోసం వెడుతుండగా మార్గ మధ్యలో నా పాస్‌పోర్టు పడిపోయినది. నా పాస్‌పోర్టు నెంబర్: **N6286223.** కావున ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయ గలరని కోరుచున్నాను.

లింగం రమాదేవి
W/o. గంగాధర్ బాబు, డోర్ నెం. 15-51
హరిజనపేట, వేట్లపాలెం-533434
సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా
సెల్: 9063332777

యానాం వార్తలు

గ్యాస్ పైప్ లైన్ లీకేజ్

ప్రజాశక్తి - యానాం

స్థానిక దరియాలతిప్ప సొసైటీ భూముల సమీపంలో గోదావరి నదిలో వేసిన చమురు సంస్థలకు సంబంధించిన గ్యాస్ పైపుల నుంచి శుక్రవారం గ్యాస్ లీకేజ్ అయింది. స్థానికుల సమాచారంతో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధాని దినేష్, మోకా బుజ్జి, లంకే జాన్ పైపులైను లీకేజ్ ప్రాంతానికి బోటు మీద వెళ్లి అక్కడి పరిస్థితిని అధికారులకు వివరించారు. తక్షణమే చమురు సంస్థలకు సంబంధించిన అధికారులు, యానాం అధికారులు స్పందించాలని కోరారు.

యానాంలో స్వచ్ఛతాహీ సేవా

ప్రజాశక్తి - యానాం

స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక గాంధీ పార్క్‌లో మున్సిపాలిటీ, పుదువై భారతీయ గ్రామీణ బ్యాంక్ సంయుక్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఒ మునిస్వామి, బ్యాంక్ ఛైర్మన్ రత్నవేల్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంజిజి బాయ్స్ హైస్కూల్‌లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు చిత్రకళ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ పాల్గొన్నారు.

విష్ణువర్ధన్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్

ప్రజాశక్తి - యానాం

చెన్నైలో జరిగిన డిస్ట్రిక్ట్ ఏ డివిజన్ వాలీబాల్ టోర్నమెంట్లో యానాం నియోజకవర్గానికి చెందిన కైలా విష్ణువర్ధన్ ఇండియన్ బ్యాంక్ జట్టు తరపున ఆడాడు. ఒకే టోర్నమెంట్లో రెండు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు కైవసం చేసుకున్నాడు. ఈ మేరకు నిర్వాహకుల చేతుల మీదుగా రెండు బంగారు నాణాలను శుక్రవారం అందుకున్నాడు.

మహారాజశ్రీ కాకినాడ 7వ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో
O.S.No.840/2020

Between
Union Bank of India ... **Plaintiff**
Sarpavaram Branch,
Kakinada

and

1. **Mamidala Varalakshmi**
W/o. Ramakrishna
2. **Mamidala Ramakrishna**
S/o. Rama Rao, D.No. 14-8-1B/D3,
Satya Prasanna Nagar,
Bhaskar Estates, Kakinada

... **Defendent's**

పై నెంబరు దావాలో వాదిగారు తనఖా బాకీ వసూలు నిమిత్తం మీపై దావా వేయగా, మీకుఎన్నిసార్లు కోర్టు వారు నోటీసులు పంపినప్పటికి మీరు కావాలని తీసుకుని యుండలేదు. కావున కోర్టు వారు మీ హాజరు నిమిత్తం 4-10-2024వ తేదీ నాటికి వాయిదా వేసి యున్నారు. సదరు దినమున మీరు స్వయముగా కాని, ప్లీడరు గారి ద్వారా కాని హాజరయి ఆక్షేపణలున్న యెడల తెలుపు కొనవచ్చును. లేనియెడల దావా మీ పరోక్షమున తీర్మానించెదరు.

అద్దేపల్లి మురళీధర్,
వాది తరపు అడ్వకేట్,
డోర్‌నెం. 64-4-10/2, జి-2, సిరితేజ అపార్ట్‌మెంట్, ప్రతాప్‌నగర్, కాకినాడ.
ఫోన్: 9849170270

కాకినాడ
15-9-2024

SUMMONS
(Substitute Service under order V rule 20 CPC as per orders of the Hon'ble Count)

IN THE COURT OF THE VIII ADDL JUNIOR CIVIL JUDGE COURT:: KAKINADA
O.S. 191/2024

Between
KRISHNA GEETHA CONSTRUCTIONS,
Rep by its Managing Partner
Seemakurty Bhaskar Rao ...**Plaintiff**
AND
Tatvarty Sunitha ... **Defendant**
To
Tatvarty Sunitha,
W/o. Tatvarty Srinivasa Rao, aged 45 years, Door No. 3-17-47/26, 4th street, Lakshmi Nagar, Kakinada.

That as per the orders of the Hon'ble court notice is hereby published that you shall appear before the Hon'ble court on 04-10-2024 either in person or through your advocate at **10:30 A.M on 04-10-2024** before the Hon'ble court, if you fail to appear the matter will be heard and decided by the Hon'ble court as per law. Hence this substitute service of suit summons published as per the orders of the Hon'ble court dated: **12-09-2024.**

BATCHU RAJESH
Advocate, Door No. 25-6-37/A,
Gamjamvari Street, KAKINADA

Kakinada
19-09-2024

SARVARAYA TEXTILES LIMITED
Registered Office: Beach Road, Kakinada, Kakinada District, Andhra Pradesh-533001.
Email ID: mystlkkd2020@gmail.com CIN: U17120AP1956PLC000814

NOTICE is hereby given that:

1. The 68th Annual General Meeting AGM] of the Company is scheduled to be held on Saturday, 28th September, 2024 at 2.30 P.M. at Beach Road, Kakinada, Kakinada District, Andhra Pradesh to transact the business as detailed in the Notice convening the Annual General meeting.

2. The Register of Members of the Company and the Share Transfer Books of the Company will be closed from 23rd September, 2024 to 28th September 2024 (both days inclusive) for the purpose of Annual General Meeting, in terms of Section 91 of Companies Act, 2013 read with Rule 10 of the Companies (Management & Administration) Rules, 2014.

3. The Company could not provide e-voting facility since the demat data could not get activated from the depositories through RTA.

Members are informed that:

(a) The dispatch of Notice of AGM is being sent to all the Members at their postal address or email address registered with the Company.

(b) In case of any queries related to the Annual General Meeting, members can send their queries to **sgsstl@yahoo.com**

(c) The manner of voting of members being present in the AGM will be on proportion principle i.e. one share one vote unlike one person one vote principle.

By order of the Board of Directors For Sarvaraya Textiles Limited

Date: 20.09.2024 **Sd/- Mr.S.B.P.S.Krishna Mohan**
Place: Andhra Pradesh **Managing Director**

ప్రకటన

నా క్లయింటు తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం మండలం, లాలాచెరువు, హౌసింగ్ బోర్డు కాలనీ, డో.నెం. 5-253రు కాపురస్తులు ధర్మలకోట సోమేశ్వరరావు గారి భార్య ధర్మలకోట విజయ, ఆధార్ నెం. 6149 8033 8634 ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

దస్తావేజు నెం. 8230/2022 గల ఆస్తిని తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, తిలక్‌రోడ్‌లో గల డో.నెం. 86-4-15 రు కాపురస్తులు **గులమ్ దస్తగిరి గారి కుమారుడు ఎండి.అక్బర్,** వయస్సు 56 సం॥లు, ఆధార్ నెం. 8078 1295 2519 గల ఆస్తిని కొనుగోలు చేసుకొనుటకు ఒప్పందం కుదుర్చుకుని ఉన్నారు. ఈదిగువ తెలిపిన ఆస్తిపై ఎవరికైన ఏమైన ఆక్షేపణ ఉన్న ఎడల మాకు ఈ ప్రకటన రోజు నుండి 10 రోజులలో లిఖిత పూర్వకంగా తెలియపరచవలెను. లేనిఎడల ఈ ఆస్తి నిర్వివాద, నిష్పేచి ఆస్తిని నా క్లయింటు నమ్మి రిజిస్టర్ సేల్ డీడ్ చేసుకొనబడును. తరువాత వచ్చిన ఎటువంటి వివాదాలు మా క్లయింట్‌పై బైండోవర్ అవవు అని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

<u>**షెడ్యూలు:**</u> తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన రాజమండ్రి రూరల్ గాంధీ ప్రకాశం నగర్ పంచాయతి ప్రస్తుతం రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన బ్లాక్ నెం. 3, జోన్ 'సి' చెందిన జిరాయితీ మెరక ఆర్.యస్. నెం. 238/1రు య. 41-31ట్లున్నూ, ఆర్.యస్. నెం. 238/2య. 15-23 ట్లున్నూ, వెరశి య. 56-55ట్లులో య 2-00ట్లులో ఉత్తరం దిశ య. 0-60 ట్లు భూమికి యితరుల తాలూకు భూమితో కలిపి వెంకట్రామయ్య నగర్ అను పేరుతో లే-అవుట్ చేయించిన ప్లాను దాఖలా ప్లాట్లులో ప్లాటు నెం. 38 రులో పడమర దిశ చ॥గ॥ 95-0ల్కు చ॥మీ॥ 79.42 ర్లు స్థలములో నాచే నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్ నందు ఆర్.సి.సి. ఫస్ట్ ఫ్లోర్ నందు ఎ.సి.సి. గల జి+1 మేడ యిల్లు, డోర్ నెం. 73-10-03/2ఎ రు (అసెస్మెంట్ నెం. 1064031244) యింటికి హద్దులు.

తూర్పు: అ. 54-0లు యీ నెంబరు ప్లాటులో చక్రవర్తుల చంద్రరావు వగైరాల తాలూకు యిల్లు. **దక్షిణం:** అ. 15-4లు అ. 20-0లు వెడల్పు గల లే-అవుట్ రోడ్డు. **పడమర:** అ. 54-6లు ప్లాటు నెం. 37రు. **ఉత్తరం:** అ. 15-4లు ప్లాటు నెం. 40రు.

యీ హద్దుల మధ్య చ॥గ॥ 95.0లు స్థలమున్నూ, అందలి గల యిల్లు, తలుపులు, ద్వారబంధములు, కిటికీలు, అలమార్లు వగైరాలున్ను అందలి గల కరెంటు సర్వీసు నెం. 1433055105126256 రున్నూ మామూలు మార్గములు, రివాజు దారి మార్గములు వగైరాలు మంచినీటి కుళాయిన్నూ మామూలు మార్గములు, రివాజు దారి మార్గములు నాకు గల యావత్తు యాజిమెంటు హక్కులతో సహాయున్నా మీకు విక్రయించడమైనది.

K.NARENDRA KUMAR, Advocate
R/o. D.No. 18-7-14/A, Lingampet, 1st Street, Behind Vambey Houses,
Dt: 20-09-2024 Rajamahendravaram, Cell: 9948175317

Before the Deputy Registrar of Chits / Arbitrator at Kakinada
A.A.C.F. No. 24 of 2023

Between:
M/s. Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Rajamahendravaram Branch, Represented byits Foreman/ Branch Manager, Mr. Mattaparthi Veera Venkata Satyanarayana Murthy, S/o. Ramanna. ***...Disputant***
AND
Sape Suryaprakash and Others ***...Opponents***

7. Pulidindi Raja Sekhar, S/o. P.Nageswara Rao, Hindu, aged 39 years, R/o. D.No. 7-65, Buddhi vari peta, Nedunuru, Inavilli Mandal.

Disputant Company వారికి రావలసిన బాకీ మొత్తము రూ. 12,89,909/-లు రాబట్టుకొనుటకు మీపై దాఖలు చేసిన పై నెంబరు డిస్ప్యూట్‌లో 7వ అపోనెంట్ అయిన అయిన మీకు పైన తెలిపిన ఆఫీసు వారు పోస్టు ద్వారా పంపిన నోటీసులు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైన తెలిపిన ఆఫీసు వారు ఆదేశాల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు ఇవ్వడం జరిగినది. కావున మీరు **ది. 27-9-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** మీరు స్వయముగా గాని, లేదా వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలియచేయవలసి ఉన్నది. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానం చేయబడునని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

By Order of
Deputy Registrar of Chits
KAKINADA

Before the Deputy Registrar of Chits / Arbitrator at Kakinada
A.A.C.F. No. 32 of 2023

Between:
M/s. Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Rajamahendravaram Branch, Represented byits Foreman/ Branch Manager, Mr. Mattaparthi Veera Venkata Satyanarayana Murthy, S/o. Ramanna. ***...Disputant***
AND
Tumu Satyaveni and Others ***...Opponents***

1. Tumu Satyaveni, W/o. Tumu Satyanarayana, Hindu, aged 53 years, Proprietor Sri Vinayaka Travels, Opp. Surya Palace, Laxmivarapu peta, Rajamahendravaram, R/o. D.No. 12-11-108, A.B.Nageswara Rao Road, Chukka Enclave, Aryapuram, Rajamahendravaram.
2. Tumu Satyanarayana, S/o. T.Surya narayana, Hindu, aged 58 years, Proprietor Sri Vinayaka Suppliears, Opp. Surya Palace, Laxmivarapu peta, Rajamahendravaram, R/o. D.No. 12-11-108, A.B.Nageswara Rao Road, Chukka Enclave, Aryapuram, Rajamahendravaram.
3. Jalluri Gopinadh Swamy, S/o. J.Satyanarayana, Hindu, aged 33 years, Assistant Manager, Cipla Ltd., Konthamuru, Rajamahendravaram, R/o. D.No. 62-15-3/1, backside R.C.M. School, Konthamuru, Rajamahendravaram.
5. Tuti Venkatesh, S/o. T.Sambasivarao, Hindu, aged 55 years, Managing Partner, Shine Intex, D.No. 79-7-5, Old Somulamma Temple Street, Syamala Nagar, Rajamahendravaram.

Disputant Company వారికి రావలసిన బాకీ మొత్తము రూ. 3,82,760/-లు రాబట్టుకొనుటకు మీపై దాఖలు చేసిన పై నెంబరు డిస్ప్యూట్‌లో 1, 2, 3 మరియు 5వ అపోనెంట్స్ అయిన మీకు పైన తెలిపిన ఆఫీసు వారు పోస్టు ద్వారా పంపిన నోటీసులు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైన తెలిపిన ఆఫీసు వారు ఆదేశాల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు ఇవ్వడం జరిగినది. కావున మీరు **ది. 27-9-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** మీరు స్వయముగా గాని, లేదా వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలియచేయవలసి ఉన్నది. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానం చేయబడునని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

By Order of
Deputy Registrar of Chits
KAKINADA

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.No. 195 /2023 I.A.S.R.No.2678/2021
O.S.No.138/2010

Between
కలిగినీడి సత్యవతి వగైరాలు ... **పిటీషనర్లు**
మరియు
గవర సత్యవతి వగైరాలు ... **రెస్పాండెంట్లు**
టు
1) గవర సత్యవతి, భర్త: సత్యనారాయణ, వయస్సు 75 సం.లు, హిందూ, గృహిణి, డోర్ నెం.9-2-91/ఎ, వెత్సావారి అగ్రహారం, అమలాపురం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
2) గవర రామారావు, తండ్రి: సత్యనారాయణ మూర్తి, వయస్సు 53 సం.లు, హిందూ, యూనాం, డోర్ నెం.9-2-91/ఎ, వెత్సా వారి అగ్రహారం, అమలాపురం, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా. .. **1, 6 రెస్పాండెంట్లు**

ఈ నెంబరు పిటీషన్ లో 3వ రెస్పాండెంట్ అయిన తుట్టా సాయమ్మ గారు మరణించినందున, ఆమె వారసులుగా తుట్టా వినోద్ కుమార్, తుట్టా విజయకుమార్ & తుట్టా జీవన్ కుమార్ లను 9, 10, 11 రెస్పాండెంట్లుగా ఫైనల్ డిక్రీ పిటీషన్ I.A.S.R.No. 2678/2021లో చేర్పించుమని కోరుచూ పిటీషన్ ను సకాలంలో దాఖలు చేయనందున సదరు 3వ రెస్పాండెంట్ పై పిటీషన్ abate అయినందున, abatement set aside పిటీషన్ దాఖలు చేయుటలో కలిగిన 592 రోజుల delayను condone చేయించుమని కోరుచూ పిటీషనర్లు దాఖలు పిటీషన్ లో మీకు ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసిననూ అమలు జరిగియుండలేదు. కావున అందుపై మీకు ఏమైనా ఆక్షేపణలు గాని, అభ్యంతరములు గాని ఉన్న ఎడల శ్రీ కోర్టువారి ఎదుట **ది.24-09-2024వ సం. తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు** స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై తెలియపర్చుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

తిక్కా వెంకట ప్రసాదరావు,
పిటీషనర్లు తరపున అడ్వకేట్
అమలాపురం. సెల్: 94400 63075

అమలాపురం
15-9-2024

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.No. 196/2023 I.A.S.R.No.2678/2021
O.S.No. 138/2010

Between
కలిగినీడి సత్యవతి వగైరాలు ... **పిటీషనర్లు**
మరియు
గవర సత్యవతి వగైరాలు ... **రెస్పాండెంట్లు**
టు
1) గవర సత్యవతి, భర్త: సత్యనారాయణ, వయస్సు 75 సం.లు, హిందూ, గృహిణి, డోర్ నెం.9-2-91/ఎ, వెత్సావారి అగ్రహారం, అమలాపురం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
2) గవర రామారావు, తండ్రి: సత్యనారాయణ మూర్తి, వయస్సు 53 సం.లు, హిందూ, యూనాం, డోర్ నెం.9-2-91/ఎ, వెత్సా వారి అగ్రహారం, అమలాపురం, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా. .. **1, 6 రెస్పాండెంట్లు**

ఈ నెంబరు పిటీషన్ లో 3వ రెస్పాండెంట్ అయిన తుట్టా సాయమ్మ గారు మరణించినందున, ఆమె వారసులుగా తుట్టా వినోద్ కుమార్, తుట్టా విజయకుమార్ & తుట్టా జీవన్ కుమార్ లను 9, 10, 11 రెస్పాండెంట్లుగా ఫైనల్ డిక్రీ పిటీషన్ I.A.S.R.No. 2678/2021లో చేర్పించుమని కోరుచూ పిటీషనర్లు దాఖలు చేసిన పిటీషన్ లో మీకు ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసిననూ అమలు జరిగియుండలేదు. కావున అందుపై మీకు ఏమైనా ఆక్షేపణలు గాని, అభ్యంతరములు గాని ఉన్న ఎడల శ్రీ కోర్టువారి ఎదుట **ది.24-09-2024వ సం. తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు** స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై తెలియపర్చుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

తిక్కా వెంకట ప్రసాదరావు,
పిటీషనర్లు తరపున అడ్వకేట్
అమలాపురం. సెల్: 94400 63075

అమలాపురం
15-9-2024

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.No. 193 /2023, I.A.S.R.No.2678/2021
O.S.No. 138/2010

Between
కలిగినీడి సత్యవతి వగైరాలు ... **పిటీషనర్లు**
మరియు
గవర సత్యవతి వగైరాలు ... **రెస్పాండెంట్లు**
టు
1) గవర సత్యవతి, భర్త: సత్యనారాయణ, వయస్సు 75 సం.లు, హిందూ, గృహిణి, డోర్ నెం.9-2-91/ఎ, వెత్సావారి అగ్రహారం, అమలాపురం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
2) గవర రామారావు, తండ్రి: సత్యనారాయణ మూర్తి, వయస్సు 53 సం.లు, హిందూ, యూనాం, డోర్ నెం.9-2-91/ఎ, వెత్సా వారి అగ్రహారం, అమలాపురం, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా. .. **1, 6 రెస్పాండెంట్లు**

ఈ నెంబరు పిటీషన్ లో 3వ రెస్పాండెంట్ అయిన తుట్టా సాయమ్మ గారు మరణించినందున, ఆమె వారసులుగా తుట్టా వినోద్ కుమార్, తుట్టా విజయకుమార్ & తుట్టా జీవన్ కుమార్ లను 9, 10, 11 రెస్పాండెంట్లుగా ఫైనల్ డిక్రీ పిటీషన్ I.A.S.R.No. 2678/2021లో చేర్పించుమని కోరుచూ పిటీషన్ ను సకాలంలో దాఖలు చేయనందున సదరు 3వ రెస్పాండెంట్ పై పిటీషన్ abate అయినందున, abatement set aside చేయించుమని కోరుచూ పిటీషనర్లు దాఖలు చేసిన పిటీషన్ లో మీకు ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసిననూ అమలు జరిగియుండలేదు. కావున అందుపై మీకు ఏమైనా ఆక్షేపణలు గాని, అభ్యంతరములు గాని ఉన్న ఎడల శ్రీ కోర్టువారి ఎదుట **ది.24-09-2024వ సం. తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు** స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై తెలియపర్చు కొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

తిక్కా వెంకట ప్రసాదరావు,
పిటీషనర్లు తరపున అడ్వకేట్
అమలాపురం. సెల్: 94400 63075

అమలాపురం
15-9-2024

మహారాజశ్రీ పెద్దాపురం సివిలు జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.P.No.11 of 2024

Between:
కందుల సరస్వతి గంగాధర్ ***...పిటిషనర్***
AND
అడపా రఘు ***...రెస్పాండెంట్స్***

<u>రెస్పాండెంట్లు:</u>
1. అడపా రఘు S/o. వెంకటేశ్వరరావు, Age 40 years, హిందువు, గోల్డ్ బిజినెస్, రాజమహేంద్రవరం, E.G. జిల్లా.
2. పైడిపల్లి సూర్యనారాయణ మూర్తి S/O. సత్య నారాయణమూర్తి, Age 58 years, హిందువు, పెద్దాపురం, కాకినాడ జిల్లా.
3. అప్పికొండ సుదర్శనరావు S/O. రామ్మోహనరావు, Age 72 years, హిందువు, ప్రతాపనగర్, కాకినాడ రురల్, కాకినాడ జిల్లా.
4. ఆదిరాజు ప్రసాద్ S/o. మంగరాజు, Age 55 years, హిందువు, పెద్దాపురం, కాకినాడ జిల్లా
5. కోరుమిల్లి చిట్టిబాబు S/o. తెలీదు, Age 72 years, హిందువు, పెద్దాపురం, కాకినాడ జిల్లా
6. భళ్ళమూడి నాగేశ్వర రామశాస్త్రి S/o. సూర్య నారాయణ, Age 53 years, హిందువు, పెద్దాపురం, కాకినాడ జిల్లా.
7. సారా సురేష్ కుమార్ @ బాబీ S/o. రామారావు, Age 55 years, హిందువు, పెద్దాపురం, కాకినాడ జిల్లా
8. బైలపూడి సత్యనారాయణ S/o Not Known, Age 63 years, Hindu, హిందువు, పెద్దాపురం, కాకినాడ జిల్లా.
9. ఆఫిషల్ రిసీవర్, రాజమహేంద్రవరం, E.G జిల్లా

ఇందుమూలముగా మీకు తెలియచేయునది ఏమనగా పిటిషనరు తనను ఇన్‌సాల్‌వెంటుగా ప్రకటించమని పై కోర్టు నందు ఇన్ సాల్ వెంటు పిటిషను దాఖలు చేసియున్నాడు. మీకు గాని ఇంకా ఎవరికైనా గాని ఆక్షేపణలు వున్న యెడల **ది. 30-09-2024 తేదీన ఉదయం 10-30** ల లగాయతు స్వయముగా కానీ మీతరపు న్యాయ వాదితో గాని పై కోర్టు నందు హాజరు అయి మీ వాదనను తెలుపుకొనవలెను. లేనియెడల శ్రీ కోర్టు వారు మీకు పరోక్షంగా తీర్పు చెబుదురు.

(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)

పెద్దాపురం, **M.K.మొహియుద్దీన్**
14-09-2024 అడ్వకేట్, పెద్దాపురం

మహారాజశ్రీ కొత్తపేట సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.P .No. 4/2024

మధ్య:
గమిడి కాశీ విశాలాక్షి, (భర్త) సూర్యనారాయణ మూర్తి, వయస్సు 39 సం॥లు, డోర్ నెం. 19-167, ఏనుగులమహల్, H/O. కొత్తపేట, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ***...పిటిషనర్***
మరియు

<u>***R-1:***</u> బచ్చు సత్యనారాయణ, (తండ్రి) పుల్లంరాజు, వయస్సు 41 సం॥లు, డోర్ నెం. 2-22, మెయిన్ రోడ్, కొత్తపేట, కొత్తపేట విలేజ్. కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

<u>***R-2:***</u> .అద్దంకి రుక్మిణి, (భర్త) బాలమురళీకృష్ణ, వయస్సు 45 సం॥లు, డోర్ నెం 3-25, మందపల్లి విలేజ్, కొత్తపేట మండలం, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

<u>***R-3:***</u> బొక్కా గౌరమ్మ, (భర్త) ఏడుకొండలు, వయస్సు, 40 సం॥లు, డోర్ నెం 19-55, ఏనుగుల మహల్, H/o. కొత్తపేట, కొత్తపేట విలేజ్, కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

<u>***R-4:***</u> . బోలిశెట్టి వెంకటేశ్వరరావు, (తండ్రి) అప్పారావు, వయస్సు48 సం॥లు, డోర్ నెం. 19-60, ఏనుగుల మహల్, కొత్తపేట శివారు, కొత్తపేట విలేజ్, కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

<u>***R-5:***</u> సలాది వెంకటేశ్వరరావు, (తండ్రి) బులి వెంకన్న, వయస్సు 60 సం॥లు, డోర్ నెం. 19-65 ఏనుగుల మహల్, కొత్తపేట శివారు, కొత్తపేట విలేజ్, కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

<u>***R-6:***</u> కుడుపూడి సత్యనారాయణ, (తండ్రి) గన్నిరాజు, వయస్సు 55 years, డోర్ నెం. 19-70, ఏనుగుల మహల్, కొత్తపేట శివారు, కొత్తపేట విలేజ్, కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

<u>***R-7:***</u> కొవ్వూరి సురేష్ రెడ్డి, S/o. గన్నిరాజు, డోర్ నెం 10-150, పాశీ గ్రామము, అత్తిలి మండలం, ప॥గో॥జిల్లా.

<u>***R-8:***</u> బయ్యే అమ్మన్న, (తండ్రి) బులి సత్యం, వయస్సు 55 సం॥లు, డోర్ నెం. 19-80 ఏనుగుల మహల్, కొత్తపేట శివారు, కొత్తపేట విలేజ్, కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

<u>***R-9:***</u> గుబ్బల పళ్ళాలమ్మ (భర్త) వీరాస్వామి, డోర్ నెం 19-99, ఏనుగుల మహల్, కొత్తపేట శివారుకొత్తపేట విలేజ్, కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

<u>***R-10:***</u> కుడుపూడి నాగరాజు (తండ్రి) బులి సత్యం, డోర్ నెం 19-71, ఏనుగుల మహల్, కొత్తపేట శివారు, కొత్తపేట విలేజ్, కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

<u>***R-11:***</u> భారతి శ్రీను (తండ్రి) సత్తియ్య, డోర్ నెం 20-70, ఏనుగుల మహల్, కొత్తపేట శివారు, కొత్తపేట విలేజ్, కొత్తపేట మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ***...రెస్పాండెంట్స్***

యిందుమూలముగా మీకు తెలియచేయునది ఏమనగా పై నెంబర్ గ్రంధములో రెస్పాండెంట్స్ దివి 18-10-2024 తేదీన వాయిదా అని ఈ ప్రకటన ద్వారా తెలియపరచడం అయినది. **దివి. 18-10-2024 తేదీన ఉదయం గం॥ 10-30 ని॥లకు** స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ వాదన తెలియపరచుకోనవలెను.

(కోర్ట్ వారి ఆర్డర్ ప్రకారం)

కొత్తపేట **జి.నారాయణప్రసాద్**
-9-202 పిటిషనర్ తరపు న్యాయవాది

పలు ప్రాంతాల్లో స్వచ్ఛతాహీ సేవ

ప్రజాశక్తి - సామర్లకోట, గండేపల్లి, కరప

సామర్లకోట రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్ ఆధ్వర్యంలో రైల్వే అధికారులు, సిబ్బంది స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. స్టేషన్‌ను శుభ్రపరచడంతోపాటు, నీటి వనరులను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికా రులు బి.శివప్రసాద్, రవికాంత్, రామ సుబ్బారావు, సంజీవ్‌కుమార్, కెవి.గిరి, కల్యాణి, రామకృష్ణ, శ్రీనివాస్, చైతన్య, లోవరాజు పాల్గొన్నారు. అలాగే పాఠశాల స్వచ్ఛత టీం, ఎకో క్లబ్ ఆధ్వర్యంలో తడిచెత్త, పొడిచెత్త, ప్రమాదకరమైన చెత్త గురించి పాఠశాల సమీపంలోని ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిఎం మున్సిపల్ హైస్కూల్ అయోధ్య రామపురం హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పరిసరాలను, పర్యావరణాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ అధికారులు, అధ్యాపకులు వి.సత్యనారాయణ, డాక్టర్ పి.సతీష్, డాక్టర్ బిహెచ్‌వి.వరప్రసాద్, బి.రాంబాబు, ఇవి.వీరాంజనేయులు పాల్గొ న్నారు. అలాగే కరపలో స్వచ్ఛతాహీ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరి రక్షణపై గోడపత్రికను ఎంఎల్‌ఎ పంతం నానాజీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యంగ్ మైండ్ స్వచ్ఛంద సేవ అధ్యక్షులు వాకాడ వెంకటరమణ, ఎస్ఎస్ఎ సిఎంఒ చామంతి నాగేశ్వరరావు, రాజబాబు, కామేశ్వరరావు, నందిపాటి ఆదినారాయణ, కామేశ్వరరావు, కుమార్, రమేష్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి - పెద్దాపురం

పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా శరీర ఆరోగ్యం పెంపొందుతుందని సిడిపిఒ జి.ఉష అన్నారు. శుక్రవారం మండలంలోని మరలావ గ్రామంలో పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్‌వైజర్ యు.ఉమాదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు షేక్ పాపాయమ్మ, వి.వెంకటలక్ష్మి, గర్భిణులు, తల్లులు పాల్గొన్నారు.

పేపర్, గుడ్డ సంచులు మాత్రమే వాడాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

దుకాణదారులు, వినియోగదారులు పర్యావరణ పరిరక్షణకు క్లాత్ మరియు పేపర్ సంచులు మాత్రమే వాడాలని పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్.విజయబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం సంఘం సభ్యులు ఏలేశ్వరంలో దుకాణాలకు వెళ్లి ప్లాస్టిక్ వాడకం వలన సంభవించే దుష్పరిణామాలను వివరించారు.

కెసిబిఎస్ ద్వారా మేలైన సేవలు

ప్రజాశక్తి - కాకినాడ

ది కాకినాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీలో ఉన్న ఖాతాదారులకు మేలైన సేవలు అందిస్తున్నామని సొసైటీ అధ్యక్షుడు కోసూరి శ్రీనివాస సత్యనారాయణమూర్తి తెలిపారు. శుక్రవారం కాకినాడలో సూర్య కళామందిరంలో బిల్డింగ్ సొసైటీ మహాజన సభ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముందు 2023- 24 సంవత్సరపు నికర లాభాలు పంపిణీ గురించి అలాగే జమా ఖర్చులు గురించి వివరించారు. సొసైటీ ఆర్థిక లావాదేవీలను సభ దృష్టికి తీసుకొచ్చారు. తమ సొసైటీ నిర్విరామంగా ఖాతాదారులకు ఎటువంటి నష్టం కలగకుండా పలు రకాల సేవలను అందిస్తుందని కోసూరి చెప్పారు. ఇన్‌ఛార్జ్ మేనేజర్ చీమలకొండ గంగాధర్ 2023- 24 సంవత్సరపు నికర లాభాల పంపిణీ పత్రం, ఆడిట్ నివేదికలను వివరించారు. ఈ సమావేశంల కెసిబిఎస్ ఉపాధ్యక్షుడు రెడ్డి వీర రాజేంద్రకుమార్, సభ్యులు ముమ్మిడి గోవిందు, ముమ్మిడి వెంకటరమణ, ముత్తా మధు, కోసూరి ఎల్‌పి లావణ్య పాల్గొన్నారు.